# కలిసి కదం తొక్కుదాం

- జిల్లా కేంద్రాల్లో ఉమ్మడి సభలు
- బాబ్లీపై ఉత్తర తెలంగాణలో ఉద్యమం
- తెదేపా, సీపీఐ, సీపీఎం నిర్ణయం
- తెరాస కలిసొస్తుందని విశ్వాసం
- చంద్రబాబుతో కామ్రేడ్ల భేటీ
- కంభంపాటి, వైవీ, కె.రామకృష్ణలతో సమన్వయ కమిటీ



భవిష్యత్తు కార్యాచరణపై మంగళవారం తన నివాసంలో జరిగిన వామపక్ష నేతల భేటీకి హాజరైన బీవీ రాఘవులుతో తెదేపా అధినేత చంద్రబాబు కరచాలనం. చిత్రంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ

హైదరాబాద్, న్యూస్‌టుడే: పొత్తు ఖరారయ్యాక తొలిసారిగా తెదేపా, సీపీఎం, సీపీఐల నేతలు భేటీ అయ్యారు. పసుపు-ఎరుపు దళాలను కలిసి కదం తొక్కించే దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. దాదాపు పదేళ్ల తర్వాత తిరిగి ఒక్కటైన తెదేపా-వామపక్షాలు పై స్థాయిలో ఉన్న సంఘీభావాన్ని అట్టడుగుస్థాయి వరకు తీసుకెళ్లాలని నిర్ణయించాయి. మూడు పార్టీల కార్యకర్తల్ని ఒక్కటి చేసి... మూడు పార్టీల జెండాలు కలిసి రెపరెపలాడేలా... యంత్రాంగంలో ఆ మేరకు స్ఫూర్తి రగిల్చేలా చేసేందుకు ఓ కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. తెదేపా అధినేత చంద్రబాబు నివాసంలో మంగళవారమిక్కడ మూడు పార్టీల నేతల (మిగతా 2లో)